జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, మార్చి 9, 2024
పేజీలు 06




# మహా శివోత్సవం




## వేములవాడలో.. మహా శివరాత్రి వైభవం

- శివనామస్మరణతో మార్మోగిన రాజన్న క్షేత్రం
- స్వామివారికి అర్చకుల ప్రత్యేక పూజలు
- రాజన్నను దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు
- ఉపవాసాలు, జాగారాలతో రాజన్నను కొలిచిన భక్తులు
- భక్తులను ఆకట్టుకున్న 'శివార్చన'
- స్వామివారి సేవలో ప్రముఖులు

**వేములవాడ, మార్చి 8, (ప్రజాజ్యోతి)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో శుక్రవారం మహా శివరాత్రి మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. స్వామివారిని దర్శించుకోవడానికి లక్షలాదిమంది భక్తులు అలయానికి పోటెత్తారు. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ రెండ్రోజులుగాభక్తుల బసతో నిండిపోయింది. ఆధ్మాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలు భక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది. జాతరకు వచ్చిన మిగతా 2లో..




















# మహా శివోత్సవం

మొదటిపేజీ తరువాయి..

భక్తులు జాత్రాగ్రౌండ్, పట్టణవీధుల్లో కలియ తిరిగుతూ ఆధ్యాత్మికతలో మునిగి తేలారు. పట్టణంలోని ఎలాంటి వాహనాలను అనుమతించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా రాజన్నను దర్శించుకున్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవచేసుకున్నారు. వాసవి సేవ సమితి ఆధ్వర్యంలోమూడు రోజులపాటు అన్నదానం నిర్వహించారు. సత్యసాయిస్వచ్ఛందసంస్థలు, కంపెనీలు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్లప్యాకెట్లు అందించారు. పలువురు భక్తులు ఉచితంగాఅన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేశారు.

**ప్రభుత్వ విప్ 'ఆది', కలెక్టర్, ఎస్పీల క్షేత్ర స్థాయి పరిశీలన**

వేములవాడ మహాశివరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ అనురాజ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ లు క్షేత్ర స్థాయిలో సందర్శించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి, ఏమైనా సమస్యలు ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు పరిశీలించి, నిర్వాహకులు, వాలంటీర్లను అభినందించారు.

**భక్తి శ్రద్ధాలతో శివభక్తుల ర్యాలీ..**

శివదీక్షాపరులు మాలవిరమణ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీగా తరలివచ్చారు. వీరి రాక సందర్భంగా పట్టణ వీధులు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. శివనామస్మరణలు. భక్తిగీతాలపనలతో వీధులు మారుమ్రోగాయి. ఈసందర్భంగా పలువురు శివభక్తులు శివుడి వేషాదరణలో ఆకట్టుకున్నారు. చేతిలో త్రిశూలం, డమరుకంతో నృత్యాలు



చేశారు. గర్భగుడిలో స్వామివారిని ప్రత్యేక స్పర్శదర్శనం ద్వారా దీక్షవిరమించారు. శివదీక్షపరులు ఆలయానికి చేరుకోవడంతో సాధారణ భక్తుల దర్శనాలు నిలిపివేశారు. రాజన్న ఆలయ అనుబంద దేవాలయాలైన బద్దిపోచమ్మ, శ్రీభీమేశ్వరాలయాలతో పాటు నగరేశ్వర, కేదారేశ్వరాలయాల్లో భక్తులరద్దీ నెలకొంది. రాజన్న ఆలయంలో దర్శించుకున్నభక్తులు బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించుకుని పూజలు నిర్వహించారు. అనుబంద దేవాలయాల్లోఆలయ యాంత్రాంగం సౌఖర్యాలను కల్పించారు.

**కోలాహలంతో నిండిన పట్టణ వీధులు..**

రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణానికి పలు ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరళివచ్చారు. కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రధానదారితో పాటు ప్రధానబస్టాండ్నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో పట్టణంలోని వీధులన్నీ సంద్రంగా మారాయి. జాత్రాగ్రౌండ్, గుడిచెరువు, జగిత్యాల బస్టాండ్ ప్రాంతాల్లో భక్తులు పోటెత్తారు. జాతర ప్రాంతాల్లో అమర్చిన సిసికెమారాల పుటేజ్లను ఆలయ ఓపెన్ స్లాబ్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించారు. సాయంత్రం ఆలయంలో స్వామివారి కల్యాణమండపంలో మహాలింగార్చన జరిగింది. రాత్రి లింగోద్భవ సమయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకముల ప్రత్యేక పూజలునిర్వహించారు.

**ఉపవాసాలు, జాగారాలతో రాజన్నను కొలిచిన భక్తులు**

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో భక్తులు ఉపవాసాలు, జాగారాలు ప్రారంభించారు. శివరాత్రి రోజున నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తే పుణ్యఫలం వస్తుందని భక్తుల ప్రగాఢనమ్మకం. రాజన్న ఆలయంలో శివుని చెంత దూపదీపాలు, నైవేద్యాలతో జాగారాలు చేయడం అనవాయితీ. పరమేశ్వరుడికిఅత్యంత ప్రీతికరమైన ఉపవాస జాగారాలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ ఆవరణలోని గుడిచెరువులోప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేదిక ముందు భక్తులు. జాగారాలు చేశారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తులుగోగుపూలు, కందగడ్డలతో వారు బస చేసేనచోటనే.. జ్యోతులు వెలిగించుకుని జాగారాలు చేశారు. తెల్లవారుజాము వరకు శివార్చన నిర్వహించారు.

**స్వామివారి సేవలో ప్రముఖులు..**

మహా శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారి సేవలో పలువురు ప్రముఖులు స్వామివారి సేవలో తరించారు.

హై కోర్టు జడ్జి కె సురేందర్ కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా, ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ హరికిషన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జితోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ప్రేమలత, సబ్ జడ్జి రవీందర్, జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్, జ్యోతిర్మయి, సుజన వారి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకోగా, వారిని ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని కరీంనగర్ ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్, జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ తదితరులు దర్శించుకున్నారు.








## శైవక్షేత్రాలను దర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 8 ( ప్రజా జ్యోతి ) : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసినశైవ క్షేత్రాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారందర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని చౌలమద్ది ఆరెపేట, వేంపేట గ్రామాలలో ఉన్న ఆలయాలను జువ్వాడి కృష్ణారావు దర్శించుకున్నారు జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్ పల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజిరెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జట్టి లక్ష్మణ్, ప్రవీణ్ రాజేందర్ శ్రీనివాస్ రవి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## శివునికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్న నవీన్ సర్కార్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 8 ( ప్రజా జ్యోతి) : మహాశివ రాత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం కమ్మర్ పల్లి మండలం ఉప్పులూరు గ్రామంలో శుక్రవారం శివ లింగానికి నవీన్ సర్కార్ అభిషేకం చేసి మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన శివ పార్వతి కళ్యాణం



గంభీరావుపేట మార్చ్ 8 (ప్రజా జ్యోతి): బ్రహ్మంగారి దేవస్థానం లో మహాశివరాత్రి నీ పురస్కరించుకొని శివ పార్వతి కళ్యాణం ఘనంగా జరిపారు. గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ లోని బ్రహ్మంగారి దేవస్థానం లో మహాశివరాత్రి రోజున శివుడికి అభిషేకలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు రోజంతా జాగార తో భక్తి కీర్తనలు శివుని నామస్మరణలతో ఉంటారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉదయ్ భాను , ఆలయ చైర్మన్ తటి కొండ తిరుపతి చారి, విశ్వకర్మ సంఘం చైర్మన్ లక్ష్మీనా రాయణ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల వద్ద మహిళా దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్ మార్చ్ 8( ప్రజా జ్యోతి)అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సుల్తానాబాద్ లోని పంట పొలాల వద్ద మహిళా రైతులు కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి, నృత్యాలు చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కూకట్ల గోపి దుగ్యాల సంతోష్ రావు రౌతు సూరి, బండ మాధవి, గెల్లు వసంత తోపాటు పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు

# శివనామ స్మరణతో మారు మ్రోగిన శివేశ్వరుని ఆలయాలు

**పాల్గొని మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**వేకువ జామున నుండే శివయ్య ఆలయాల్లో బారులు తీరి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

గన్నేరువరం మార్చి 8 (ప్రజా జ్యోతి) : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలంలోని పలు ఆలయాల్లో వేకువజామున నుండే భక్తులు బారులు తీరి శివయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గన్నేరువరం మండలం జంగపల్లి మార్కండేయ ఆలయం, మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, అలు



గునూరు డివిజన్లో శివపార్వపార్వతుల కల్యాణంలో అయినా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శివరాత్రి పర్వదినంగా దేవుణ్ణి ఒకటే వేడుకున్నానని నా నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని ఆ పరమశివున్నీ వేడుకున్నానని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు భారీ ఎత్తున శివయ్య ఆలయాలకు తరలివచ్చి వారి వారి మొక్కలను చెల్లించుకొని కోర్కెలను తీర్చుకున్నారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం ని వీక్షించిన ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకున్నదని వారు ఆనందాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, శివ భక్తులు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ భిక్షేశ్వరాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

మంథని, మార్చి 8 (ప్రజా జ్యోతి): మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహావాది విజయకుమార్, మహవాది శివ, శ్రీరంభట్ల శ్రీనివాస్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రవేశించిన శ్రీధర్ బాబు మొదట విగ్నేశ్వరున్ని దర్శించుకున్న అనంతరం లింగ రూపంగా ఉన్న దక్షిణామూర్తిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ బిక్షేశ్వర స్వామికి వేద పండితులు కాచే లింగన్న, ఆలయ పూజారి పల్లి సంజీవ్ లు స్వామివారికి శ్రీధర్ బాబుతో అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు.





అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఐలి ప్రసాద్, శ్రీరంభట్ల శ్రీనివాస్, పెంటరి రాజు, పెంద్రి సురేష్ రెడ్డి, పెరవేణి లింగయ్య యాదవ్, శశి భూషణ్ కాచే, చొప్పకట్ల హనుమంతరావు, లైసెట్టి రాజు, మహిళా నాయకురాళ్ళు పెంద్రి రమాదేవి, శ్రీరంభట్ల సంతోషి, మారుపాక నిహారిక, ఆయేషా బేగం తదితరులు ఉన్నారు.

# జనసంద్రమైన మంథని గోదావరి తీరం

**శివనామస్మరణతో ఊగిపోయిన శివసత్తులు**

మంథని, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గోదావరి నదికి భక్తజనం పోటెత్తారు. గోదావరి భక్తజన సంద్రాన్ని తలపించింది. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల నుంచి భక్తులు గోదావరి స్నానాలకు తండోపతండాలుగా తరలివచ్చారు. గోదావరిలో అభ్యంగన స్నానాలు ఆచరించి దేవాలయాలు సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఒక దశలో భక్తులను అదుపు చేయడం పోలీసులకు కష్టసాధ్యమైంది. గోదావరికి వచ్చి వెళ్లే రహదారి ట్రాఫిక్ తో కిక్కిరిసిపోవడంతో తోపులాట జరిగి భక్తులు అసహనం వ్యక్తం చేశారు. కార్లు, ఆటోలు, బైక్ లు అనుమతించడంతో కాలిబాటన వెళ్లే భక్తులకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు చాకచక్యంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. గోదావరి స్నాన



ఘట్టాల వద్ద భక్తులు స్నానం చేయడానికి కుళాయిలు ఏర్పాటు చేశారు.మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక గదులు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. మల్లన్న దేవునికి బోనాలు చెల్లించుకునే భక్తులు అసంఖ్యాకంగా రావడంతో మంథని పట్టణంలో వ్యాపార లావాదేవీలు జోరుగా సాగాయి. మంథని అంబేద్కర్ చౌక్ జన సందోహాన్ని తలపించింది. గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.



**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు:**

మహాశివరాత్రి సందర్భంగా గోదావరి నదికి పుణ్యస్నాలు ఆచరించడానికి వస్తున్న భక్తులకు మంథని యూత్ కాంగ్రెస్ బస్ డిపో వద్ద అల్పాహారం ఏర్పాటు చేసింది. ఆర్యవైశ్య సంఘం పాలు పంపిణీ చేసింది. మణికంఠ టెంట్ హౌస్ యజమాని త్రాగు నీటిని సరఫరా చేశారు.

# వేసంగికి సాగునీటి కొరత లేకుండా చూస్తాం

**రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు డి ఈ ఈ: రమేష్**

మంథని,మార్చి 8 (ప్రజా జ్యోతి): మంథని ప్రాంత రైతులు వేసంగి పంట సాగునీటి కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని పంటకు సరిపడా నీళ్లు ఇస్తామని ఇరిగేషన్ బోర్డు రమేష్ తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీళ్లు చొప్పదండి మండలం రేవెళ్ల వరకు వచ్చాయని వాటిని ఎస్ఆర్పి ద్వారా ఎస్సారెస్పీ డి 83 కాలువకు మళ్ళి ఇస్తామని అన్నారు. ప్రస్తుతం జగిత్యాల కాకతీయ కాలువ జో – 1ద్వారా నీటి సరఫరా జరుగు



తున్నదని అన్నారు. జోన్ – 1 నిలిపివేస్తే రేవెల్లకు నీళ్లు అందుతాయని అన్నారు. జగిత్యాల జోన్ టు ఓపెన్ చేసి రేవెళ్ల నుండి గుండారం చెరువుకు నీటిని తరలిస్తామని అన్నారు. గుండారం నుంచి ముత్తారం మండలం సీతంపేట వరకు మంథని మండలం ఖానాపూర్ వరకు సాగునీటిని సరఫరా చేస్తామని అన్నారు. మంథని ప్రాంత రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంథని శివారు రెడ్డి చెరువుకు కూడా మైదుపల్లి శివారులో గల డి 83 కెనాల్ ద్వారా సాగు నీటిని సరఫరా చేస్తామని ఐబి డి ఈ రమేష్ తెలియజేశారు.




మహిళా దినోత్సవం సందర్భంగా

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

కోరుట్ల,మార్చి 8 ,ప్రజా జ్యోతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో మహిళా పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. శుక్రవారం పట్టణ పారిశుద్ధ్యంలోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువరానివ ని సానిటరీ ఇన్స్పెక్టర్ గజానందు అన్నారు. వీరు పారిశుద్ధ విధులు నిర్వర్తిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో పాత్ర వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది, మహిళా పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## బుర్ర కొండయ్య గౌడ్ బహుజన ఉద్యమ స్ఫూర్తి మరువ లేనిది

**మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని.**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 08: బుర్ర కొండయ్య గౌడ్ బహుజన ఉద్యమ స్ఫూర్తి మరువలేనిదని మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఎలిగేడు గ్రామానికి వెళ్లి బుర్ర కొండయ్య కుటుంబాన్ని పరామర్శించి కొండయ్య చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం సురేందర్ సన్ని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని గౌడ కులస్తుల సమస్యల పట్ల ఎన లేని పోరాటాలు చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అన్ని కులాలను కలుపుకొని ఉద్యమించిన గొప్ప బహుజన ఉద్యమ నాయకులు బుర్ర కొండయ్య గౌడ్ అని కొనియాడారు. అలాంటి ఉద్యమ నాయకులు మన మధ్యన లేకపోవడం బాధాకరం అని, వారు లేని లోటు వారి కుటుంబానికే కాకుండ బహుజన ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాదిగ శక్తి జిల్లా కన్వీనర్ కళ్లే పల్లి రవి, దళిత నాయకులు కవ్వంపల్లి కొండయ్య లు ఉన్నారు.

## పెన్సిల్ మొన పై శివలింగం నాగసర్పం

మల్యాల, మార్చి 8 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రం కొత్తపేట కు చెందిన తడుక పవన్ పెన్సిల్ మొన పైన నాగసర్పం తో కూడిన శివలింగం ఆకారాన్ని చెక్కి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిభను చాటాడు.గతంలో బతుకమ్మ ఎత్తుకున్న మహిళ ఆకారాన్ని చెక్కి ప్రశంసలు అందుకున్న పవన్ భవిష్యత్తులో మరిన్ని కళాకృతులు ఆవిష్కరించాలని ఆకాంక్షిస్తూ పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



# మహా శివరాత్రి కి ఆలయాలలో ప్రత్యేక పూజలు

**శివ నామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు**
**కళ్యాణం లో పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు**

సుల్తానాబాద్, మార్చ్ 8( ప్రజా జ్యోతి) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పాలు శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. ఉదయం నుండే భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు మండలంలోని భూపతిపూర్ గర్రపల్లి బొంతకుంటపల్లి కాట్నపల్లి కనుకుల రాముని పల్లి మున్సిపల్ పరిధిలోని పూసాల శంభు లింగేశ్వర స్వామి ఆలయం భక్త మార్కండేయ ఆలయం శివాలయం వేణుగోపాల స్వామి అనుబంధ దేవాలమైన శంభు లింగేశ్వర ఆలయం అతి పురాతనమైన ఊరుకు ఉత్తర దిక్కున ఉన్న గుడి మిట్టపల్లి శ్రీ శివ ఆలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని శివపార్వతులను తనివితీరా దర్శించుకుని పునీతులయ్యారు అనంతరం శివాలయంలో శివ పార్వతుల



కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా వేద పండితులు నిర్వహించారు ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు శివపార్వతులను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు అనంతరం ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ దంపతులు ఆలయంలో శివపార్వతులను ఎదుర్కొన్నారు శివపార్వతుల కళ్యాణాన్ని వేద పండితులు భక్తులకు వివరించారు శివుడిని పార్వతీదేవి పరిణయమాడిన విధానాన్ని వివరించారు అనంతరం కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు దంపతులు జెడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ పల్లా సదాలక్ష్మి మురళీధర్ దంపతులు శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్ దంపతులు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ సాయిరీ పద్మ మహేందర్ పురం ప్రేమ్చందర్రావు పురం రమణ అబ్బాయి గౌడ్ గుర్రాల శ్రీనివాస్ వలస నీలయ్య దంపతులు తోపాటు ఆలయాల డైరెక్టర్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు మంచినీటి సౌకర్యాన్ని ఆయా ఆలయాల చైర్మన్ డైరెక్టర్ లతోపాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులు సౌకర్యాలను కల్పించారు.

# చూడముచ్చటగా జరిగిన శివపార్వతుల కళ్యాణం

**పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పలు ఆలయాల నిర్వాహకులు**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 8 ( ప్రజా జ్యోతి) : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణం ఓంకారేశ్వర ఆలయం, మార్కండేయ శివాలయం, శ్రీమదేశ్వర శివాలయం, ఆరబెట్ట శివాలయం తో పాటు పలు మండలాల్లో శివపార్వతుల కళ్యాణం కనుల పండుగగా జరిగింది. వేకువ జామున నుండే ఆయా ఆలయాల్లో భక్తులు బారులు తీరి శివపార్వతులకు మొక్కులుచెల్లించుకున్నారు. హర హర మహాదేవ శంభో శంకర అన్న భక్తుల పలుకులతోశివాలయాలన్నీ మారుమ్రోగాయి. ఇందులో భాగంగా శివాలయంలో పలువురు నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వ్యాపారస్తులు కూడా శివపార్వతులను దర్శించుకున్నారు. శివాలయాల్లో నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ఆలయాల నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన పలువురు నాయకులు, వ్యాపారులు మైలారపు రాంబాబు,



మైలారపు లింబాద్రి, మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కోట కిషన్, గంప శ్రీనివాస్, ఎలేష్ లతోపాటు తదితరులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉండాలి

గంభీరావుపేట మార్చ్ 8 (ప్రజా జ్యోతి) : సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి మహిళలను ప్రోత్సహించడం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. గంభీరావుపేట మండలం గోరంట్ల గ్రామంలో జెడ్పిటిసి విజయ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళలకు సమాజంలో సమాన హక్కులు కల్పించాలి, సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య వివక్షను రూపుమాపడం ద్వారా సమానత్వాన్ని తీసుకు రావడానికి మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు అని అన్నారు. ఈ రోజును జరుపుకోవడానికి పునాది ఉత్తర అమెరికా, యూరప్‌కు చెందిన కార్మిక ఉద్యమం ద్వారా వేయబడింది. మహిళల హక్కుల కోసం చరిత్ర పుటల్లో నమోదైన అనేక ఉద్యమాల్లో ఈ ఉద్యమం ఒకటి. మొదటి మహిళా దినోత్సవాన్ని 1909 ఫిబ్రవరి 28న అమెరికాలో జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్‌లో



జరిగిన గార్మెంట్ సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా దీనిని నిర్వహించింది. ఈ నిరసనలో మహిళలు పని పరిస్థితులు సరిగా లేకపోవడంతో సమ్మెకు దిగారు. దీని తరువాత, 1910లో, డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్‌కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ ప్రతిపాదన తర్వాత, 1911లో అనేక ఐరోపా దేశాలలో మొదటి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు, దీనిలో లక్షలాది మంది పాల్గొనేవారు మహిళల హక్కుల కోసం తమ గళాన్ని వినిపించారు.ఆనాటి నుంచి నేటి వరకు మహిళల హక్కులు, ఆత్మగౌరవం కోసం గళం విప్పి నాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అయితే, ఐక్యరాజ్యసమితి 1975లో ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించింది, రెండేళ్ల తర్వాత 1977లో యూఎన్ జనరల్ అసెంబ్లీ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఇలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొలుముల అంజమ్మ ఎర్రం లతికా అంగన్వాడి టీచర్లు మహిళ సిఏ ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 11న ఐటిఐ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి) ,మార్చి-08: మార్చి 11న ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నా మని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహా చారి ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ఆధ్వర్యంలో మార్చి 11న సోమవారం ఉదయం 9-30 గంటలకు పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ మేళాకు హైదరాబాద్, కరీంనగర్ నుండి పలు కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు.ఐటిఐ పాసైన అభ్యర్థులు, పాస్ అయి అప్రెంటిస్ షిప్ రాని అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in. అనే వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని సరియైన ధృవపత్రాలతో (ఎస్.ఎస్.సి , ఐ.టి.ఐ., బయోడేటా, ఆధార్ కార్డ్ , రెండు ఫోటోలు, బ్యాంక్ అకౌంట్) పెద్దపల్లి ప్రభుత్వ



ఐటిఐలో మార్చి 11న హాజరు కావాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు





కోరుట్ల మార్చ్ 8 ప్రజా జ్యోతి: శివనామస్మరణతో పట్టణంలోని ఆలయాలు మారుమోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని శైవ క్షేత్రాలు అదేవిధంగా ఆలయాలు ఉదయం నుండి ప్రత్యేక పూజా విధి కార్యక్రమాలతో శివనామ స్మరణతో మారుమోగినాయి. భక్తులు ఉదయం నుండే ఆలయాలకు బారులు తీరారు. శివాలయాలలో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక యజ్ఞాధి కార్యక్రమాలు కల్యాణాలను చేశారు. పండితులు రుద్రం యమకం చమకములతో అభిషేకాధి కార్యక్రమాలను నిర్వహించారు. వేలాది మది భక్తులు పట్టణంలోని కోటి నవ దుర్గా దేవాలయం, అతి పురాతన దేవాలయమైన మహాదేవ స్వామి దేవాలయాలను దర్శించుకున్నారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మహాదేవ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని స్వామివారికి అభిషేకాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ చైర్మన్ పిట్టల నరేష్ సన్మానించారు.

# మహాశివరాత్రి పర్వదినం రోజున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



ముస్సిపల్ చైర్ పర్సన్ అడువాల
జ్యోతి ప్రత్యేక పూజలు



బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 8 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండలం పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామిని మహాశివరాత్రి పర్వదినాన కుటుంబ సమేతంగా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, మాజీ చైర్ పర్సన్ టి. విజయలక్ష్మికి ఈవో అద్లూరి అనూష, ట్రస్ట్ పౌండర్ పోరండ్ల శంకరయ్య వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయన వెంట కొండ్ర రాంచంద్రరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, పెంబట్ల మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న, ధర్మకర్తలు, వివిధ హోదాలో ఉన్న నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనతో ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కోలా జమున, జడ్పీటిసి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ తదితరులు ఉన్నారు.

# నేత్ర పర్వమైన శివపార్వతుల కళ్యాణం

**ఆలయాలలో శివనామస్మరణ హోరు**
**వైభవంగా కళ్యాణోత్సవం**



శంకరపట్నం, ప్రజాతంత్ర, మార్చ్ 8: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం కేశవపట్నం, తాడికల్, మలంగూర్, చింతలపల్లి, ముత్తారం, కొత్తగట్టు తదితర గ్రామాల శివాలయాలలో ప్రాతః కాలం అభిషేక పూజలు, ఉదయం కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. కన్నాపూర్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శివ కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణానికి ఎంపీటీసీ దంపతులు ఆనవాయితీగా పట్టు వస్త్రాలు, పుస్తె, మెట్టెలు సమర్పించారు, కాసం దామోదర్ రెడ్డి దంపతులు, ఎంపీటీసీ దంపతులు వధూవరుల పక్షాన పెద్దలుగా పాల్గొనగా అంగరంగ వైభవంగా పూజారి మురళీధర చార్యుల వేద మంత్రాచ్చారణలతో శివపార్వతుల కళ్యాణోత్సవం కనుల పండుగలా, కమనీయంగా జరిగింది. ఆలయాలలో రోజంతా జరిగిన పూజా కార్యక్రమాలతో ఆద్యంతం భక్తులు శివ నామస్మరణ చేశారు. శివరామకృష్ణ భజన మండలి బృందం భజన గీతాలను ఆలపించారు. ఆలపించి శివనామ స్మరణలో మునిగి తేలారు. గ్రామ మాజీ సర్పంచ్ కాటన్ వెంకటరమణారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగల నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించి ఆనందించారు.





## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కల్యాణ మహోత్సవం

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 8 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం జగద్గురు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిలు గోవిందామాంబల కళ్యాణ మహోత్సవం ను నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. ఉదయము ప్రత్యేక పూజలు అనంతరం హోమాన్ని ఘనంగా నిర్వహించారు..తదనంతరంఅన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి తెలిపారు.రాత్రి కళ్యాణ మహోత్సవానికి భక్తులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి ,ప్రధాన కార్యదర్శి దురిశెట్టి నటరాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఇందూర్ గిరిధర్ ,కోశాధికారి నాంపల్లి సంజీవ్ , సహాయ కార్యదర్శి కోటగిరి సంతోష్ ఇల్లేందుల కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భవాని శంకరుల కళ్యాణోత్సవం



శంకరపట్నం, మార్చి 8 (ప్రజా జ్యోతి) మండల కేంద్రం శ్రీ భవాని శంకర ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా అభిషేకం,వివిధ పూజా కార్యక్రమాలు అభిషేకాలు జరిగాయి. ఉదయం ఆలయ వ్యవస్థాపక నిర్మాణ దాతలుపాలడుగుల వంశీయుల ఆధ్వర్యంలో వారు పట్టు వస్త్రాలు సమర్పించగా ఆలయ పూజారి బంగిమటం నాగరాజు, రాఘవాచార్యుల వేదమంత్రోచ్చారణలతో శ్రీ భవాని శంకరులకళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, నేత్రానందంగా జరిగింది. రోజంతా జరిగిన పూజా కార్యక్రమాలతో పాటు శివ కేశవ భజన మండలి ఆధ్వర్యంలోభూపతి నాగభూషణం, బొంగోని శ్రీనివాసుల బృందం భక్తి గీతాలు ఆలాపనచేశారు. సాయంత్రం మహిళలు ఆలయంలోజాగాహార దీపాలను వెలిగించారు. గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించి, దర్శించుకుని పులకితులయ్యారు.

## ప్రమాదవశాత్తు పూరిల్లుదగ్ధం



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 08: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన లాటుకూరి లక్ష్మయ్యకు చెందిన పూరీలు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యింది. దీనితో ఇంట్లో గల సామాగ్రి కాలి బూడిదయింది .ఇల్లు కాలిపోయి గూడు కరువైన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణం ఆర్థిక సహాయం అందించాలని ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శంకరపట్నం, మార్చి 8 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని తాడికల్ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని శుక్రవారం రావుల సంపత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ మార్చ్ 8( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లె గ్రామంలో శుక్రవారం ఐదులక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మట్టి రోడ్డు లేకుండా నిర్మాణం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు సాయిరి మహేందర్ పన్నాల రాములు పన్నాల తిరుపతి శేఖర్ అధికారులు పలువురు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

కొడిమ్యాల,మార్చి 08,(ప్రజాజ్యోతి):ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన సిరిమల్ల దేవయ్య (58) గత కొంత కాలం గా మతిస్థిమితం సరిగా లేదని, ఉదయ కాల సమయంలో తిప్పాయపల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావి వద్ద వేప పుల్ల తెంపే క్రమంలో కాలు జారీ,బావిలో పడి చనిపోయాడని మృతుని భార్య సిరిమల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కోరుట్ల సిఐకి ఘన సన్మానం

కోరుట్ల టౌన్, మా ర్చ్ 08 ( ప్రజాజ్యోతి ) : కోరుట్ల సీఐ ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబును ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయనను శాలువాతో సన్మానించి, మిఠాయి తినిపించారు. భారత రాజ్యాంగం ముఖ్యాంశాల బుక్కును అందజేశారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాజ్యాంగం వల్లే ఈ హోదాలో ఉన్నామన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి తనను కలిసి చెప్పవచ్చునని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడడం అందరి బాధ్యత అని, అందుకోసం చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, సీనియర్ పాత్రికేయులు బలిజ రాజారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, దేవయ్య ,రంగయ్య సురేందర్ తదితరులు ఉన్నారు.





## రాజన్నను దర్శించుకున్న బండి సంజయ్

వేములవాడ మార్చ్8 (ప్రజా జ్యోతి : వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనంగా, ఆలయ సూపరిండెంట్ తిరుపతిరావు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, నాయకులు అల్లాడి రమేష్, సగ్గు రాహుల్, పిన్నింటి హనుమాన్లు ఉన్నారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు మార్చి 12వరకు పొడిగింపు

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి –08: స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు మార్చి 12 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు నేరుగా వచ్చి మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలకు మించరాదని, దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధృవపత్రాలు ఆధార్ కార్డ్, ఫొటోలతో దరఖాస్తు చేయాలని, అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 – 2268686 లో, బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయ ఆఫీసు వేళల్లో సంప్రదించాలని, మార్చి 9, 10 వ తేదీలలో సెలవు దినాలలో సైతం దరఖాస్తులు తీసుకోబడతాయని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## శివ నామస్మరణతో శివాలయాలు



మల్యాల, మార్చి 8 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలంలోని శివాలయాల్లో శివనామస్మరణతో మారుమోగాయి మహాశివ రాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు బోలా శంకరుని దర్శించుకోవడానికి బారులు తీరారు.ఆలయ పూజారులు భక్తులు శివలింగాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు అలంకరణలతో లింగోద్భ కాలంలో శివయ్య దర్శనంతో కన్నుల పండుగగా మహాశివరాత్రి వేడుకలు ఘనంగాన్ని జరిగాయి.మండల కేంద్రంలోని శివాలయంలో భక్తులతో దర్శనానికి బారులు తీరారు ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా కనిపించింది.శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రి రోజున ఉ.అభిషేకాలు,రుద్ర హోమం మరియు రాత్రి 9.45 ని.లకు పార్వతి పరమేశ్వర స్వామి వార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.భక్తులకు ఇబ్బందులు కలవకుండా స్థానిక ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను చేశారు.





# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

**బియ్యం కొంటాం రేషన్ బియ్యం కొంటాం**
**అధికారుల కనుసన్నల్లోనే అక్రమ వ్యాపారం**
**మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 8: పేద ప్రజల ఆహార భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి.పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి సుల్తానాబాద్ ఎలిగేడు జూలపల్లి పాలకుర్తి అంతర్గాం రామగుండం మొదలైన మండలాల్లో అక్రమ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ఎక్కువ మంది తినడంలేదనేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వం అందించే బియ్యం వద్దు అనడం ఎందుకని ప్రతి నెలా రేషన్ షాపుకు వెళ్లి రేషన్ తీసుకుంటున్నరు. దీంతో లబ్ధిదారుల వద్ద రేషన్ బియ్యం పేరుకు పోతున్నాయి. అదే అక్రమార్కులకు వరంగా మారింది. ఇంట్లో పేరుకు పోయిన రేషన్ బియ్యాన్ని లబ్దిదారులు కొనుగోలుదారులకు కిలో రూ 10 చొప్పున అమ్ముతున్నారు.

**నిఘా నిద్రపోతుంటే.. దగా దండుకుంటుంది. అన్నట్లు నిరుపేదల కడుపు నింపాల్సిన సర్కారు బియ్యం సందులలో తిరుగుతూ సరిహద్దులు దాటి అక్రమార్కుల జేబులు నింపుతుంది.. అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

**బియ్యం కొంటాం.. రేషన్ బియ్యం..!**

ఆయా మండలాల్లో తెల్లవారింది మొదలు బియ్యం ఉన్నాయా రేషన్ బియ్యం.. మేము కొంటాం అంటూ కొంతమంది బైక్ పై వచ్చి ప్రతి ఇల్లు తిరుగుతూ బియ్యం సేకరిస్తున్నారు. ఉదయం సేకరించిన బియ్యాన్ని నమ్మకస్తులైన ఒక ఇంట్లో పెట్టి చీకటి పడిన తర్వాత ద్విచక్ర వాహనం, ఆటోల్లో వారి ప్రాంతానికి తరలిస్తున్నారు. అలా వివిధ గ్రామాల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని బడా వ్యాపారులకు విక్రయిస్తున్నారు. రహస్య ప్రదేశంలో నిల్వ ఉంచిన బియ్యాన్ని అదును చూసి లారీల ద్వారా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు.

**దాడులు అంతంత మాత్రమే**

పేదల బియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకోవాల్సిన పౌరసరఫరాల శాఖ, పోలీసులు, విజిలెన్స్ అధికారులు ఆశించిన స్థాయిలో తనిఖీలు చేయడం లేదు. దీంతో అక్రమ రవాణా సాగుతోంది. అరకొర తనిఖీలతో సరిపెట్టడమే కానీ, పూర్తి స్థాయిలో అధికారులు తనిఖీలు చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీల సమయంలో పట్టుబడినా కొందరు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిసింది. ఆయా శాఖల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా ఆయా శాఖల అధికారులు దృష్టి సారించి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన అవసరం ఉంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
# అంగన్వాడీ ఆశ వర్కర్ పారిశుద్ధ కార్మికులకు సన్మానం

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**
**13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్**
**ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల టౌన్, మార్చ్ 08 ( ప్రజాజ్యోతి )అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి ఆశా వర్కర్స్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి సన్మానించారు ఈకార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత అంగన్వాడీలు



తిరుమల హిమగిరి దండవేని రాజమణి ఆశా వర్కర్ అన్నపూర్ణ బైరి రేణుక రాగుల రేవతి మ్యాకల నర్సయ్య ఎంబెరి సత్యనారాయణ చిన్న విశ్వనాథం పేట భాస్కర్ శంభోజి మధు గద్దం మల్లేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ వాలంటర్లు గ్రామీణులకు అవగాహన కల్పించాలి

**విద్యార్థిని విద్యార్థులు అభివృద్ధి సాధించాలి..**
**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు**
**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

గన్నేరువరం మార్చి 8 (ప్రజా జ్యోతి) : ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు వివిధ అంశాలపై గ్రామీణులకు అవగాహన కల్పించాలని, విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వాలంటర్ల కు సూచించారు. మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవ పథకం ఎన్ ఎస్ ఎస్




శిబిరంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరంలో విద్యార్థులు ప్రతి ఇంటిలో సర్వే నిర్వహించి సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మొక్కల పెంపకం, పర్యావరణం, తదితర అంశాలపై చైతన్యపర్చాలని వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి సంబంధిత లోపాలను వారికి తెలియచేయాలని అన్నారు. అవసరమైన వారికి వైద్యులచే మాట్లాడి ఉచితంగా మందులు ఇవ్వాలని అన్నారు. అంతేకాకుండా విద్యాభ్యాసంలోనే విద్యార్థులు సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థుల విద్యార్థులు పలువురు నాయకులు పాల్గొన్నారు.